
# కనికట్టు

## ఎ. లక్ష్మీ మనోజ్ఞ


రండి బాబు రండి! అమ్మా చూడండి!

బాబూ చూడండి!

మీ జేబుల్లో ధనరాసులు కురిపిస్తాను.




స్టాండర్డ్ కథలపోటీలో మొదటి



మీ కళ్ళముందు రంభను నిలబెడతాను.
గాల్లో నడిపిస్తాను.
గంతులు వేయిస్తాను
కనీవినీ ఎరుగని విచిత్రాలు చూపిస్తాను.
రండి బాబూ రండి.
అరుస్తున్నాడు కనికట్టువాడు.
ఊరి జనమంతా వాటిచుట్టూ మూగారు.
అదిచూసి అతను ముసిముసిగా నవ్వుకుంటూ తన ప్రజ్ఞ చూపిస్తున్నాడు.

# బహుమతి పొందిన కథ

ప్రదర్శనకు కొంతమేర గిరి గీశాడు. ఆ గిరి బైట నిలబడ్డారు జనం.

గిరి బైట నిలబడ్డవారిలో ఒకరి దగ్గరకెళ్ళి

"ఏది బాబూ నీ జేబులో నుండి ఒక రూపాయి తియ్యి" అన్నాడు.

"ఇంద"

ఆ వ్యక్తి రూపాయి నోటిచ్చాడు.

కనికట్టువాడా నోటును పైకెత్తి పట్టుకుని అందరికీ చూపుతూ

"చూడండి బాబూ ఇది ఒక్క రూపాయి. కేవలం ఒక రూపాయి మాత్రమే. దీన్ని పదిరూపాయలుగా మార్చి ఇతనికిస్తున్నాను. ఎలా ఇస్తానో చూడండి. చూడండి బాబూ! ఇదిగో ఇదొక రాగిడబ్బా! చూస్తున్నారుగా! బాగా చూడండి బాబూ. దీన్నిలా బోర్లించాను. ఏం లేవు లోపల. చూసారుగా ఇప్పుడు దీన్ని మామూలుగా ఉంచాను" అని తన ఎడం చేతిలో కర్ర ఎత్తి దానిపై రెండు దెబ్బలువేసి ఏదో వినపడకుండా గొణిగాడు. వెంటనే రాగిడబ్బాలో చెయ్యిపెట్టి పైకి తీసాడు.

"చూసారా. చూడండి. బాగా చూడండి. పది రూపాయల నోటు. ఒక రూపాయి తీసుకుని పది రూపాయలు లిస్తున్నాను. పది రూపాయలు బాబూ! పది రూపాయలు తీసుకో" రూపాయి నోటిచ్చిన వాడికి పదిరూపాయలు ఇచ్చాడు.

"ఛాన్స్ బాబూ! ఛాన్స్. ఇచ్చిందానికి రెండింతలు ఇస్తాను బాబూ. పదిస్తే ఇరవై ఇస్తాను. శీఘ్రమైకి వలభై రండి బాబూ రండమ్మా రండి!" జనం ఒక్కసారిగా అతనివైపు జరిగి.

"ఇదిగో రెండు రూపాయలు తీసుకో" ఇదిగో ఐదు, ఇదిగో పది అంటూ జనం అతని మీదికొచ్చారు.

"ఆగండాగండి. అంతా ఇలా ఒక్కసారిగా కాదు. ఒక్కొక్కరే ఇవ్వండి. ఆ ఏదమ్మా! నీ రెండు రూపాయలు నోటేది?" అంటూ ఆమె ఇచ్చిన నోటు జేబులో పెట్టుకుని రాగిడబ్బాపై రెండు దెబ్బలు కొట్టి డబ్బాలో నుండి నాలుగు రూపాయలు తీసి

"ఇదిగో చిన్నమ్మా! నీకు నాలుగు రూపాయలు" ఆ యువతి నాలుగు రూపాయలు అందుకుని సంతోషించింది.

ఇలా అందరి దగ్గరా డబ్బులు తీసుకుని జేబులో పెట్టుకున్నాడు కనికట్టువాడు.

"ఇక్కడికి ఒక అయిటమ్ అయిపోయింది బాబూ! ఇక రెండవది చూడండి బాబూ! ఏదమ్మాయ్ ! ఆ చేట ఇలా ఇవ్వవే?" అన్నాడు.

బుట్ట దగ్గర కూర్చున్న నల్లపిల్లవైపు తిరిగి ఆ పిల్లకు ఇరవై ఏళ్లుంటాయి.

ఆ అమ్మాయి చేట అందించింది.

"ఉట్టినేకాదు ఇసుకపోసి" కసురుకున్నాడు కనికట్టువాడు.

నల్లపిల్ల చేటలో ఇసుకపోసి ఇచ్చింది.

"ఇలా చూడండి అమ్మా. ఈ ఇసుక చూసారుగా! ఇది ఇసుక కాదు. చిల్లరపైసలు. అన్ని చిల్లరపైసలే. ఇప్పుడు చూడండి. ఇవన్నీ చిల్లర డబ్బులేకదూ?" అంటూ చేటని జనం వైపుకి తీసికెళ్ళి వంచాడు.

"అద్భుతం! ఆశ్చర్యం జనం నోరు తెరిచారు.

"చూస్తున్నారుగా అన్ని ఐదు పైసలు, పది పైసలు, పావలా, వయాపైసా బిళ్ళలే" ఏరుకోండి బాబూ ఏరుకోండి" జనం ఆత్రంగా గబగబా ఒకరినొకరు నెట్టుకుంటూ, కొట్టుకుంటూ తోసుకుంటూ కిందపడ్డ చిల్లర నాణాలు



గంటం చే

"ఏమయ్యా? బ్రోకరూ! ఈ ఇంట్లో ఇరవైనాలుగుగంటలూ నీళ్లొస్తాయని చెప్పావు! కనీసం గంట కూడా రావట్లేదేంటి?"

"నేచెప్పింది నెలకు ఇరవై నాలుగ్గంటలు సార్"

"హా?"

—పద్మశ్రీ (మాణిక్యారం)

ఏరుకోసాగారు.

కనికట్టువాడు చేటవతల పడేసి బుట్ట తీసుకున్నాడు.

నల్లపిల్ల ముద్దల్లే కూర్చుంది.

"ఆ ఇంకిప్పుడు విచిత్రాలు చూడండి బాబూ ఈ కత్తి చూసారుగా" బాగా బారెడు పొడవున్న ఓ కత్తిని చూపాడు అందరికీ.

"ఈ కత్తినిలా నా గొంతులోకి గుచ్చుకుంటున్నాను చూడండి" ఫక్‌మంటూ కత్తి గొంతులోకి దిగబడింది. గిరంతా గెంతులేసాడు గొంతులోకి దిగబడిన కత్తి ఊగుతోంది.

జనంలో కొందరు హర్షధ్వానాలు చేస్తే మరికొందరు అది చూళ్ళేక కళ్లు మూసుకున్నారు కత్తిని లాగేసాడు రెండు నిముషాలకి.

కంఠానికి ఆవైపు ఈవైపు రక్తం కొంచెం కారింది. అయినా వాడది లెక్క చేయలేదు.

ఇలా రకరకాల తమాషాలు ఓ గంటసేపు చేసి జనాన్ని ఆనందపెట్టిన గారడివాడు తట్టబుట్ట సర్దుకుంటుంటే నల్లపిల్ల చిరుగుల గుడ్డనేలపై పరిచింది.

అంతా ఆ గుడ్డ మీదకి చిల్లర పైసలు




వెలుగులోకి వచ్చిన ప్రతీ స్టార్ హీరో ఇచ్చే ఇంటర్‌వ్యూలలో కథ నచ్చితేగాని నేను ఒప్పుకోను అంటూ వుంటారు.

'నియంత' చిత్రం కథ నచ్చక ఆ చిత్రంలో నటించడానికి నిరాకరించాడు రాజశేఖర్. వంద చిత్రాలకు దర్శకత్వం వహించిన దర్శకుడి చిత్రాన్నే నిరాకరించాడా అని అందరికీ ఆశ్చర్యం వేసింది. కాని నియంత విడుదలైన తర్వాత ఆ చిత్రం చూసినవాళ్ళకు అనిపించింది రాజశేఖర్ తెలివైన పని చేశాడని.

—శరత్‌కుమార్

నిర్ణయం





**లేదే?**

పరీక్షించాక వళ్లు మండి అడిగాడు డాక్టర్ వెంకటేశాన్ని
"ఏం బాబూ ! బోతల్‌హౌస్‌కి గాని వెళ్లావా?"
"లేద్సార్ ఇంటికే రప్పించుకున్నానే" తెల్లబోయి చెప్పాడు.

—దుర్గాశేఖర్ (తగరపువలస)

విసిరారు. వాళ్లకి తెలుసు. వాడు కనికట్టువాడని. అయినా సరే వాడికి డబ్బు విసిరారు.

ఆ డబ్బులు మూటగట్టుకుని కనికట్టువాడు వెళ్ళిపోయాడు.

అప్పుడుగానీ ఆ జనానికి గుర్తుకు రాలేదు. వాడు తమ అసలు డబ్బు కాజేసాడని. వాడిచ్చిన కాగితాలు చూసుకున్నారు. అవి పిచ్చివి. నోట్లు కాదు. వాడు తమని బాగా మోసం చేసాడని గ్రహించారు. కాస్సేపలా నోట్లు తమని భ్రమింప చేసాయని గుర్తించారు.

వాడి మోజులోపడి ఆ పూట కూలిపనికి క్కూడా పోలేదన్నది గుర్తొచ్చాక ఆకలి దహించ సాగింది.

ఆ మర్నాటి నుండి ఆ ఊళ్లో ఎలక్షన్ల హడావుడి ప్రారంభమైంది.

గూడెం అంతా కొత్త పెళ్ళికూతురులా ముస్తాబైంది. మద్రాసు తీసుకెళ్ళి సినిమాలో చేర్పిస్తానన్న దొంగ ప్రోకరు మాటలు నమ్మి కలల్లో తేలిపోయే కన్నెపిల్ల మనసల్లే వుందా ఊరు.

జీపులు, వ్యాన్లు, లారీలు, కార్లు ఒకటే తిరుగుడు, ఒకటే సందడి.

మైకుల్లోంచి ద్వంద్వార్థాల పాటల హోరు.

గూడెం మధ్యలో వున్న బ్రొడాయి దగ్గరకి చేరారు జనమంతా.

నాయకుడు మైకుముందు నిలబడి గొంతు చించుకుంటున్నాడు.

"అయ్యలారా! అమ్మల్లారా! మా పార్టీ పదవిలోకి రాగానే ముందుగా చేపట్టేది మీ సంక్షేమ కార్యక్రమాలే. మీ దరిద్రాన్ని రూపు మాపుతాం, మీ పిల్లలందరికీ ఉద్యోగాలిస్తాం. కట్టుకోవడానికి గుడ్డలిస్తాం. ఉండడానికి ఇళ్లు వేయిస్తాం. మీకు తిండికి లోటు రాకుండా చూస్తాం, ఊరికో ఫ్యాక్టరీ పెట్టిస్తాం. ఇంటికో పరిశ్రమ ఏర్పాటు చేయిస్తాం"

"మరి తాగడానికి నీళ్లో" అడిగారు వింటున్న వారిలో ఒకడు.

"ఓ దానికేం భాగ్యం. నాలుగిళ్లకొకటి చొప్పున బోరింగ్ పంపులు వేయిస్తాం. మీ పిల్లలకి ఉచితంగా చదువులు చెప్పిస్తాం" ఈ మాటలు వింటూ జనం ఉత్సాహంతో చప్పట్లు కొట్టారు. ఈలలు వేసారు. ఆనందోత్సాహాలతో కేకలు వేసారు.

"మా పార్టీ పవర్‌లోకి రావాలేగానీ చంద్ర మండలానికి పంపేవాళ్ళల్లో ఈ వూరివాడ్ని ఒకడ్ని సెలెక్ట్ చేసుకోవడం ఖాయం"

చివరి మాటలకి జనం మరింత ఉత్సాహంతో చప్పట్లు కొట్టారు.

కాపరివాడు పండుగముందు రోజు గొర్రెల మందని చూసి ఆనందించినట్టు ఆనందించాడు నాయకుడు.

ప్రచార ప్రహసనం ముగిసింది.

ఎన్నికలైపోయాయి.

పట్టాభిషేకాలు జరిగాయి.

నాయకుడు చెప్పినవేవీ చెయ్యడని జనం తెలిసి కూడా అతనికే ఓటు వేసారు కనికట్టువాడికి డబ్బిచ్చినట్లుగా.

ఒక్కసారిగా గుర్తొచ్చింది గూడెం జనానికి కనికట్టు చేసిన రోజు. ఓట్లేసే రోజు. నాయకుడు వచ్చిన రోజు పన్లోకి పోలేదని.

ఫలితంగా కామందుకు కోపం వచ్చింది.

మూడునాగాలు పెట్టారని కామందు మండిపడ్డాడు.

తిండిలేక పిల్లాజెల్లా పస్తులున్నారు.

దిక్కుమొక్కులేని వాళ్ళమని వాళ్ళకప్పుడు తెలిసింది.

కనికట్టువాడు, నల్లపిల్ల ఊరిబైట నడుస్తున్నారు.

"ఓరన్నా ఈ ఊళ్లోకి పోదాంరా! డబ్బులేస్తారు జనం" అంది నల్లపిల్ల.

"ఆ ఊరే! ఏ మొహం పెట్టుకుని పోదామే! మనం చేసిన మోసం తెలుసుకుని జనం దేహశుద్ధి చేయరే! వద్దు" ఒక్కరిని ఒకేసారి మాత్రం మోసం చేయగలం" అన్నాడు.


మరో వూరిదారి పట్టారిద్దరు.

నాలుగు నెలల తరువాత ఆ నాయకుడే మరో పార్టీలో చేరి అదే జనం ముందు అదే చోట తన కొత్త పార్టీ గురించి, తాము చేయబోయే ఘనకార్యాల గురించి చెబుతున్నాడు.

"అయ్యల్లారా! అమ్మల్లారా! మా పార్టీ పదవిలోకి రాగానే ..."

అదే దారిన కూలికిపోతూ ఇద్దరు అనుకుంటున్నారు. "ఈయనకంటే ఆ కనికట్టువాడే నయంరా" అని. పక్కన నడుస్తున్నవాడు "నిజమే సుమా" అన్నట్టు చూసాడు.

*






**వార్తలు**

ఈమధ్య ఎలక్షన్స్ వచ్చినప్పుడల్లా రాజకీయాల్లో ప్రవేశించని వ్యక్తుల గురించి వార్తలలో రావడం ఒక ప్రత్యేకత "నాగేశ్వరరావుగారి పేరు వార్తలలో రావడం పత్రికలకు మామూలు వైపోయింది. కానీ ఈసారి శారదగారి పేరు కూడా వచ్చింది. గమ్మత్తేమిటంటే ఈ ఇద్దరూ రాజకీయాల్లోకి ప్రవేశించకపోయినా వారు పోటీచేసే నియోజకవర్గాల వివరాలు కూడా పత్రికలలో వచ్చాయి.

—శరత్‌కుమార్